# కన్యాన్వేషణ

## కె.వి.బి. ఆనంద్

అబ్బాయికి పిల్ల దొరక్క పెళ్ళి జరగటంలేదని ఎవరయినా మీతో చెబితే నమ్ముతారా? నమ్మరు. కాని మా చక్రవర్తి పెళ్ళి మాత్రం పిల్ల దొరక్కనే వాయిదా పడుతుంది. ఆశ్చర్యపోతున్నారా? నిజం సుమండీ.

మీరు చెబితే నవ్వుకుంటారేమో కాని చక్రవర్తి కన్యాన్వేషణ పర్వాన్ని పరిశీలిస్తే ఘజనిమహమ్మద్ దండయాత్రలే గుర్తొస్తాయి నాకు. పిల్ల కుదిరే నాటికి చక్రవర్తి సుమారు ఆరేడు ఎగ్జిబిషన్లలో, అదేలెండి పెండ్లి చూపుల కార్యక్రమాలలో పాల్గొన్నాడు. పెళ్ళి చూపును ఎక్సిబిషన్‌తో పోల్చినందుకు

---

లిన వివరాలు మాట్లాడుకుని ఆ ఇద్దరూ వెళ్ళిపోయారు.

అనుకున్న ప్రకారం మర్నాడు సాయంత్రం సేఠ్ నందకిశోర్ నగరం పొలిమేరలోని గుట్టమీదికి 50000 రూపాయలు తీసుకుని ఒంటరిగా వెళ్ళాడు.

ఆ ఇద్దరూ కూడా తాము తెచ్చిన పెట్టెను సేఠ్‌జీ ముందుంచి "నోట్లకట్టలను జాగ్రత్తగా చూసుకోండి సేఠ్‌జీ మేము మోసం చేశామని మీరు అనుకోకూడదు." అంటూ పెట్టె తెరిచారు.

సేఠ్‌జీ ఆనందంతో పెట్టెలోని నోట్లకట్టలను పరీక్షించసాగాడు. ఆ సమయంలో ఆయనకి డబ్బు తప్ప ఇంకేమీ కనిపించడంలేదు.

ఇంతలో వెనకాలనుంచి సేఠ్‌జీ మెడమీద బలమైన దెబ్బపడింది. కళ్ళుఅదిరి పడిపోయాడు సేఠ్‌జీ. మరు క్షణంలో ఆయన పీకమీద గుడ్డవేసి, రెండు బలమైన చేతులు మెడని నులిమివేశాయి. నిమిషాలలో సేఠ్‌జీ ప్రాణం గాలిలో కలిసిపోయింది.

సేఠ్‌జీ తెచ్చిన పెట్టెనూ, తమ పెట్టెనూ తీసుకుని ఆ ఇద్దరూ వెళ్ళిపోయారు. క్రిందటిరోజు వాళ్ళు సేఠ్‌జీకి చూపించినవి అసలునోట్లే అవి దొంగనోటని భ్రమపడి ప్రాణం పోగొట్టుకున్నాడు సేఠ్‌జీ.

నన్ను మన్నించాలి సామాన్యంగా ఎగ్జిబిషన్‌కి వెళ్ళినప్పుడు చాలా చాలా చూస్తాం. నచ్చింది ఎన్నుకుంటాము పెండ్లి చూపుల తతంగం కూడా నాకో ఎగ్జిబిషన్ లాగే కనపడుతుంది. మా చక్రవర్తి విషయం చెప్పేముందు మరో విషయం కూడా మీకు చెప్పాలి. తన సహధర్మచారిణిని వెతుక్కోవడంలో కొన్ని సూత్రాలను చక్రవర్తి తు.చ. తప్పకుండా పాటిస్తాడు. అందులో ముఖ్యంగా కాబోయే వధువును వాడిగా కొన్ని ప్రశ్నలను అడుగుతాడు సంతృప్తికరమయిన సమాధానం కన్యనుండి దొరకక పందువల్లనే చక్రవర్తి స్వయంవరయాత్రలో విరాళ చెందుతున్నాడు. గడచిన ఆరు యాత్రలలో ఒకటి తన తల్లికి నచ్చలేదు. మరొకటి తన తండ్రికి నచ్చలేదు. ఇంకొకటి చక్రవర్తికి నచ్చినా తన తల్లి తండ్రులిద్దరికి నచ్చలేదు చివరిది ముగ్గురికి నచ్చినా చక్రవర్తి తన ప్రశ్నావళిలో పాల్గొలేదన్న కారణంగా విముఖత చూపించాడు. ఇప్పుడు నమ్ముతారా: మా చక్రవర్తి ఘజనీ దండయాత్రలే చేస్తున్నాడని అయినా పట్టు వదలని విక్రమార్కునిలా చెట్టుమీద శవాన్ని భుజం మీద వేసుకుని, క్షమించండి. చేతిలోని ప్రశ్నావళిని జేబులో భద్రంగా దాచుకుని వధువన్వేషణలో విసుగు చెందక ముందడుగు వేస్తున్నాడు ప్రస్తుత కథాకాలంలో మన పెళ్ళి మార్కు చక్రవర్తి కుమారుడు సప్తమ స్వయంవర యాత్రలో అడుగుపెట్టాడు.

ఆమె పేరు రాధాదేవి

అతి సామాన్య కుటుంబీకుల బిడ్డ. చదువుకున్నది, తెలివైనది. స్వాగత సత్కారాలు. సామాన్య లాంఛనాలు ముగిసిన తరువాత చక్రవర్తి అతని తల్లి తండ్రులు పిల్లను చూసారు, ముగ్గురులోనూ ప్రాథమిక సంతృప్తి కలిగింది. అయినప్పటికి మన మార్కు పెళ్ళికొడుకు వధువుతో ఇంటర్వ్యూ కోరాడు.

చివరకు ఎలాగయితేనేం రాధాదేవి చక్రవర్తుల ఏకాంత సమావేశం ఏర్పాటయింది. చక్రవర్తి తల్లిదండ్రులు ఈసారి లోకంలోవున్న దేవుళ్ళందరికి మొక్కుకున్నాడు,

"స్త్రీ స్వాతంత్ర్యాన్ని ఎంతవరకు సమర్థిస్తారు"? పందిరిక్రింద తనకోసం వేసిన కుర్చీలో కూర్చుంటూనే రాధాదేవిని ఓరకంటచూస్తూ అడిగాడు చక్రవర్తి.

కొద్దిక్షణాలవరకు ఆమెలో చలనం కనిపించలేదు అతనికి. స్త్రీ సహజమయిన లజ్జను ఆమె కనులు వ్యక్తం చేశాయి. చేరువలో ఇంకో కుర్చీఉన్నా ఆమెను కూర్చోమనలేదు చక్రవర్తి. ఆమె కూర్చోనూ లేదు. మొదటి ప్రశ్నను తిరిగిఅడిగాడు ఆమె కన్నుల్లోకిచూస్తూ.

"స్త్రీస్వాతంత్ర్యమని ....పురుష స్వాతంత్ర్యమని వేరువేరుగా ఉన్నాయని నేను అనుకోవటంలేదు. ఈమాటలన్న వార్తలలో వినేవిమరియు పత్రికలలోను నవలలలోను చదివేసేను. తాను

న్న పరిధులలో ఎటువంటి కట్టుబాట్లు ప్రాధాన్యతలేకుండా స్వేచ్ఛగా తమకు నచ్చేటట్టుగా జీవితాన్ని గడపాలని ప్రతిజీవి కోరుకుంటుంది దీన్నే మేము స్వాతంత్ర్యమని అంటాను. ఇక్కడ స్త్రీ పురుషులన్న భేదమేమీ లేదు. అలాంటప్పుడు స్త్రీ స్వాతంత్ర్య మన్నమాటే ఉద్భవించదు. రాధాదేవి స్పష్టంగా చెప్పింది.

"అయితే సంఘం స్త్రీలకు విధించిన కట్టుబాట్ల సంగతి మాటేమిటి?" వెంటనే అడిగాడు చక్రవర్తి కుతూహలంగా.

రాధాదేవి అతని కనులలోకి ఓ క్షణంచూసి "చాలా మంచి ప్రశ్న వేశారుమీరు. కట్టుబాట్లనేవి మీరను కున్నట్టు ఒక్క స్త్రీలకేకాదు పురుషులకు కూడా ఉన్నాయి అయితే దురదృష్ట వశాత్తు ఆర్యులు పెట్టిన కొన్ని ధర్మాలను సూచించిన కొన్ని సూత్రాల్నినేడు మన కట్టుబాట్ల కింద చెప్పుకుంటు న్నాము. నిజానికి ఈ రెండింటికీ చాలా భేదముంది"

....ఒక్షణం అతని కనులలోకి వింతగాచూసి మళ్ళీ మొదలుపెట్టి రాధా దేవి. సృష్టి మొదలయిన దగ్గరనుండి స్త్రీ మూర్తికి పవిత్రతను చుట్టబెట్టి, దాన్ని కాపాడుకోవటానికి కొన్ని ధర్మాలను సూచించారు. ఆ ధర్మాలే నేడు కట్టుబాట్లుగా చలామణి అవుతున్నాయి. ఈ కట్టుబాట్లు చాలామంది అనుకుంటు న్నట్లు బంధనాలు మాత్రంకాదు" అంది కాస్త హెచ్చుస్వరంతో.

అప్పటికి ఆమె నిల్చునే ఉంది.

"అలా కుర్చీలో కూర్చోండి మీరు" మర్యాదగా అన్నాడు చక్రవర్తి.

తనఇంట్లో తనకే మర్యాదచెబు తున్న చక్రవర్తిని ఓసారి చూసి మన సులో నవ్వుకుంటూ కుర్చీలో కూర్చుంది.

"సంసార జీవితంలో భార్యాభర్తలు బాధ్యత ఏ విధంగా ఉండాలని భావి స్తారు? ఈ ప్రశ్న మీకు మింగుడుపడే అవుతుంది: కాని మీ అభిప్రాయాలు ఏ విధంగా వున్నాయో తెలుసుకోవాలని మాత్రమే అడుగుతున్నాను. సంసార జీవితంపై మీకు కొన్ని నిశ్చితాభిప్రా యాలు ఉండవచ్చు ఆ అభిప్రాయాలే మీతో కాస్త తెలియపరచండి?" ఆమెను చూస్తూ అడిగాడు చక్రవర్తి.

బండికున్న ఇరుసుకు సంసారమని భావిస్తే చక్రాలే భార్యాభర్తలని నా అభి ప్రాయం. బండికున్న రెండు చక్రాలు ఎప్పుడూ సమతలం మీదే ప్రయాణిం చవు. అవి ఎల్లప్పుడూ వాటిని కలుపు తున్న ఇరుసుద్వారా గమనాభిస్థానాన్ని కాపాడుకుంటూ ప్రయాణించవు. అలానే సంసారంలో భార్యభర్తల మధ్య అవగాహన ఎంతో ముఖ్యం. ఉమ్మడి సంసారంలో అయితే దీని అవసరం ఎంతో వుంది. భార్యాభర్తల దాపరికం అంటూ ఉండకూడదు. కొన్ని సందర్భాలలో ఇద్దరిలో ఒకరు అవతలి వారి అభిప్రాయాన్ని ఏకీభవించలేక పరిస్థితిని ఎదుర్కొనవచ్చు. అటువంటి

సందర్భంలో విషయాన్ని దాచేయటం ఎంతో ముఖ్యం. అయితే దాపరికమనేది అనుమానాలకు దారి తీస్తుంది. అనుమానాలు చోటు చేసుకున్న సంసారాలు ఇరుసు విరిగిన బండిలానే ప్రయాణం చేస్తాయి. అటువంటి సంసారంలో శాంతిసౌఖ్యాలు ఏ విధంగా విలుస్తాయంటారు !

రాధాదేవి చెబుతున్నంతసేపు ఆమెనే పరీక్షించి చూసాడు చక్రవర్తి. ఆమెలో తను వెదుకుతున్న మూర్తిని చూస్తున్నానని కొంచెంసేపుఅనుకున్నాడు

"చాలా బాగా చెప్పారు. చూడండి! వరకట్నంపై మీ అభిప్రాయమేమిటి ? రెస్పాన్సు ఎలా వుంటుందోనని కావాలనే అడిగాడు అతను.

"క్షమించండి ఈ ప్రశ్నకు నా వద్ద జవాబు లేదు" వెంటనే అంది రాధాదేవి

ఎందువల్ల ? చక్రవర్తి ప్రశ్నించాడు

"ఈ విషయం కేవలం మా మగవాళ్ళకు మాత్రమే సంబంధించినది. వాళ్ళ వాళ్ళ అభిప్రాయాలను బట్టి దాని కున్న విలువ మారుతూ ఉంటుంది" అంది రాధాదేవి

చివరి ప్రశ్న జవాబు చెప్పి మీరు వెళ్ళిపోవచ్చు. ప్రస్తుతపు వివాహ వ్యవస్థపై మీ అభిప్రాయ మేమిటి ? కుతూహలంతో ఆమె కళ్ళలోకి చూస్తూ అడిగాడు చక్రవర్తి

"నేటి మన వివాహ వ్యవస్థపై నాకు కొన్ని భేదాభిప్రాయా లున్నాయి. నా అభిప్రాయాలతో మీరు ఏకీభవించలేకపోవచ్చు. అయినా మీరు అడిగారు కనుక చెప్పక తప్పటంలేదు".

ఓసారి చక్రవర్తి కళ్ళలోకి చూసి చెప్పటం ప్రారంభించింది.

"[illegible]కి మన వివాహ వ్యవస్థ ఎన్నో లాంఛనాలతో కూడుకున్నది. ఉదాహరణకు ఈ పెళ్ళిచూపులు మొదలైన తతంగాలు అనవసరమనినేనను కాని దాని ఏర్పాటు ఎంతో అర్భాటంగా ఉండటాన్ని నేను సమర్థించను. ఇక పోతే కొంతమంది వధువుతలిదండ్రులు ఆస్తిపాస్తులు, గౌరవ మర్యాదలను ఒక ప్రమాణికంగా చూస్తుంటారు. ఇక అమ్మాయి గొప్పతనాన్ని ప్రతిబింబిస్తాయనుకుంటారు. అయినా వచ్చి కావాలనుకున్నా అమ్మాయి శాశ్వతంగా తమ యింటికే అయినప్పుడు మిగతా విషయాలను ఎందుకు కొంత బద్దగా చూస్తారో నాకర్థంకాదు. ఒకవేళ అమ్మాయి గుణగణాల్ని అవి ప్రతిబింబిస్తాయనుకుంటె....! తన కనుగుణంగా తీర్చిదిద్దుకునే బాధ్యత కట్టుకున్న భర్తది.

ఇకపోతే వివాహం పేరుతో చాలా ధనాన్ని వెచ్చించటాన్ని కూడా నేను సమర్ధించను. శాస్త్రసమ్మతమని గౌరవ మర్యాదలనే ముసుగులాటలో జరుగుతున్న వివాహాలు అన్నీకూడా శాంతి సౌభాగ్యాలతోనే జీవితాన్ని గడుపుతున్నాయని మీరు భావిస్తున్నారా? పరువు ప్రతిష్ఠలు....! గౌరవమర్యాదలన్న ముసలగులో ఏమీలేనివాడు కూడా ఖాసు

పాత్రై వివాహాన్ని ఘనంగా జరిపించాలనుకుంటాడు. ఆదర్శంకోరి ఎవరైనా రిజిస్టర్ ఆఫీసులో పెండ్లి జరుపుకుంటే, లోకులు కాకులై ఎన్నో అనుకుంటారు. పిసినారి అంటారు. డబ్బువెనుకేసుకున్నాడంటారు. ఇంకా ఎన్నో అంటారు.

చివరిగా పెండ్లి చూపుల గురించి మొదటి చూపులోనే ఒకరినొకరు అర్థం చేసుకుంటారన్నది పొరపాటు. ఒకరినొకరు చూసుకొనేది వారి అందాన్ని, శరీరసౌష్ఠవాన్నిను. ఆదృష్టిలోనే వారు ఆకర్షితులవుతారు తప్ప ఇంకేవిధంగా వారు ప్రభావితులు కాలేరు. ఏమంటారు?

ఓసారి చక్రవర్తి కళ్ళల్లోకి చూసి ఆగింది రాధాదేవి.

"ఊ! చెప్పండి" కుతూహలంగా చూసాడు ఆమెలోకి చక్రవర్తి.

కొంతమంది కొన్ని నిశ్చితాభిప్రాయాలతో కావలసిన కన్యకోసం వెతుక్కుంటూ వెళుతుంటారు. మరికొంతమంది తల్లితండ్రుల యిష్టప్రకారం. వారు చూపిన కన్యమెడలో బుద్ధిగా తాళి కట్టేస్తారు ఇది ఏమాత్రం హర్షించదగిన విషయంకాదు. మన యిష్టా అయిష్టాలతో వారు ఏకీభవించే పరిస్థితిని ఏర్పరుచుకోవటం కూడా అవసరమే. స్త్రీ పురుషుల్లో ఎవరైనా తమ అభిప్రాయాలకనుగుణంగా పెండ్లి చేసుకోవటం వలన మాత్రమే సంసారజీవితం సుఖమయం కావటానికి అవకాశాలు ఎక్కువని నేను నమ్ముతాను. అయితే....వివాహం ఏవిధంగా జరిగినప్పటికీ భార్యాభర్తలమధ్య పరస్పర అవగాహనలేనప్పుడు ఏజీవితాలు సుఖమయంకావు.

చూడండీ! నా జవాబులు మీకు సంతృప్తికరంగా ఉండకపోవచ్చు. అయితే ఇవి నా అభిప్రాయాలుగానే గుర్తించండి వస్తాను.

ఓసారి చక్రవర్తి కళ్ళల్లోకి వింతగా చూసి వెళ్ళిపోయింది రాధాదేవి.

చక్రవర్తి ఆమె వెళ్ళినవైపే చూస్తూ రాధాదేవి ఎంత తెలివైనది తన అభిప్రాయాలను ఎంత నిశ్చయంగా, నిర్భయంగా చెప్పింది" అనుకున్నాడు.

తన అభిరుచులకు సరిపోయే విధంగా వెదుకబోయిన కన్యను రాధాదేవిలో చూసాడు చక్రవర్తి.

ఆమెకు తనంటే యిష్టముందో లేదో! ఆ ఆలోచనరాగానే కొంచెం కలత చెందాడు.

అయితే రాధాదేవి విసిరిన వింతనే చూపు. ఆమె యిష్టాన్ని తెలిపినట్లుంగా ఉంది చక్రవర్తికి. ★

